# దేవుని మర్మము మరియు ఏడవ దూత

## *The Seventh Angel and the Mystery of God*

దేవుని వాక్యంలో మత్తయి 24:36 అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రికి మాత్రమే (ఎరుగును) గాని, ఏ మనుష్యుడైనను పరలోకమందలి దూతలైనను ఎరుగరు. యోహాను 8:28లో కావున యేసు మీరు మనుష్యకుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు, నా అంతట నేనే ఏమిచేయక, తండ్రీ నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు.

యోహాను 15:15 దాసుడు తన యజమానుడు చేయు దానిని ఎరుగడు. గనుక ఇక మిమ్మును దాసులనని పిలువక స్నేహితులని పిలుచుచున్నాను. ఎందుకనగా నేను తండ్రి వలన విన్న సంగతులన్నిటిని మీకు తెలియజేసితిని.

యేసుక్రీస్తు పునరుత్థానుడై తన యొక్క శిష్యుడైన యోహానుకు అనేక మర్మములను భవిష్యత్‌తో జరుగబోయే విషయములను పద్మసు అనే సముద్రపు దీవిలో 2 సం.లలో అనేకమైన వాక్య మర్మములను యోహానుకు తెలియజేసినాడు. ప్రకటన 1:1-3 జీవ వాక్యమును గూర్చినది, ఆది నుండి ఏది యుండెనో, ఏది వింటిమో, కన్నులార ఏది చూచితిమో, ఏది నిదానించి కనుక్కొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాను. ఆ జీవము ప్రత్యక్షమయ్యేను తండ్రి యొద్ద నుండి మనకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవము మేము చూచి ఆ జీవమును గూర్చి సాక్ష్యమిచ్చుచూ, దానిని మీకు తెలియపరుచుచున్నాము. మాతో కూడా మీకును సహవాసం కలుగునట్లు మేము చూచిన దానిని మీకు తెలియజేయుచున్నాను. మన సహవాసమైతే తండ్రితో కూడాను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడాను ఉన్నది మన సంతోషము పరిపూర్ణమవుటకు మేమీ సంగతులను వ్రాయుచున్నాను. ప్రకటన గ్రంథం జూక ప్రవచనాత్మకమైన గ్రంథం పాత నిబంధనలో అనేకమైన గుర్తులకు సూచనగా ఉన్నవి. ప్రవక్తలైనా



దానియేలు, యోషయ, యిర్మియా ఇంకా అనేక దైవ సేవకుల ద్వారా తనయొక్క వాక్య వాగ్ధానములను నెరవేర్చినాడు. దానియేలు ద్వారా చివరికాల తీర్పును గూర్చి దానియేలు గ్రంథం 7:9 వచనంలో తెలియజేసినాడు. మత్తయి 19:27,28 "పేతురు ఇదిగో మేము సమస్తము విడిచిపెట్టి నిన్ను వెంబడించితిమి గనుక మాకేమి దొరుకునని ఆయనను అడుగగా యేసు వారితో ఇట్లనెను ప్రపంచ పునర్చనయందు మనుష్య కుమారుడు తన మహిమ గల సింహాసనము మీద ఆసీనుడై యుండునపుడు నన్ను వెంబడించిన మీరును పండ్రెండ్రు సింహాసనముల మీద ఆసీనులై ఇశ్రాయేలు పండ్రెండు గోత్రముల వారికి తీర్పు తీర్చుదురు.

యేసుక్రీస్తు తన యొక్క వధువు పునరుత్థాన దర్శనము గూర్చి మరియు పరిశుద్ధుల పునరుత్థానం గూర్చి తనయొక్క శిష్యులకు తెలియజేసినాడు. అలాగే యోహానుకు కూడ క్రీ.శ. 95-96 సం.లో ప్రకటన గ్రంధంను ఆయన దూత లేక వర్తమానికుని ద్వారా ఆయన గుర్తులను తెలియజేసినాడు. దేవుడు తనయొక్క చివరికాల వాక్యం వధువుకు మాత్రమే తన యొక్క ప్రత్యక్షతను తెలియజేసినాడు.

కొన్ని విషయములను మీకు తెలియపరుస్తాను. మొదటగా అంత్య క్రీస్తు అనగా నాశన పుత్రుడు బయలుపరచబడితే గాని ఆ దినము రాదు అని పరిశుద్ధ బైబిల్ గ్రంథము తెలియజేస్తుంది 2తిమోతి 2:7-13. అయితే దేవుడు చివరి కాల ప్రవక్త ద్వారా అనేకమైన మర్మములను తెలియజేసినాడు. అపవాది యొక్క సంతతి మతం లేక సిద్ధాంతం అనే ముసుగులో పనిచేసి దేవుని యొక్క ప్రజలను ఆయన నుండి వేరు చేస్తుంది. ఏర్పరచిన వారిని సహితం మోసం చేయుటకు అపవాది ప్రయత్నిస్తుంది. అపవాది వాక్యమును అనుకరిస్తు వాక్యం తానే వ్రాస్తాడు కాని వానికి వాక్యానుసారంగా జీవించే శక్తి వానికి లేదు, రాదు. ఇసుక మీద తన ప్రజలను కట్టి వారిని మోసం చేస్తాడు. మొదట ఆదికాండంలో వాడు అవ్వను మోసం చేసినట్లు యోహాను 8:44, 1తిమోతి 2:14, 2కొరింథి 11:2 దేవాసక్తితో మీ యెడల ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన

కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పించవలెనని మిమ్మును ప్రదానం చేసితిని గాని. అపవాది అవ్వకు దగ్గరకు వాక్యంతోనే వచ్చినాడు. దేవుని వాక్యం నిజం కాని వాడు ఇది నిజమా? ఈ యొక్క ఫలములను తింటే మీరు చావనే చావరు వాక్యాన్ని అబద్ధంగా మార్చి అవ్వను, అవ్వ ద్వారా ఆదాము మోసపోయినాడు. విధి ద్వారా శాపం, మరణం లోకం లోనికి ప్రవేశించాయి.

ప్రకటన 2:9 యూదులు అపవాది ద్వారా యేసుక్రీస్తును గుర్తించక సిలువ వేసినారు. రోమా ప్రభుత్వం చీకటియుగంలో అనేకమంది క్రైస్తవులను అతి దారుణంగా చిత్రహింసలకు గురిచేసి చంపివేసినారు. వారు అపవాది మతమునకు చెందినవారు. వారు మృగం యొక్క ముద్రను కలిగియుంటారు. ప్రకటన గ్రంథం 13వ అధ్యాయం పూర్తిగా అమెరికా దేశం గూర్చి వ్రాయబడినది మరియు క్రీ.శ. 325 సం.లో రోమా దేశంలో నైసియా అనే ప్రదేశంలో ఆలోచన సభ జరిగింది. అప్పుడు క్రైస్తవ సంఘములోని అనేకమైన సిద్ధాంతాలను ప్రవేశపెట్టినారు. బైబిల్‌లో లేనివి కూడా కలిపినారు. ఇప్పుడు కూడా ప్రపంచ శాంతిని గూర్చి మొత్తం మతములు అన్ని ఒక్క తాటికిందకు వస్తున్నాయి.

ప్రియ దేవుని బిడ్డా దేవుడు నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నాడు. కాని అపవాది సంఘశాఖల వారిని ప్రేమిస్తున్నాడు. ఆదికాండంలో అవ్వతో అన్నవిధంగా మీరు చావనే చావరు. మీ యొక్క కనులు తెరువబడి మీరు దేవతల వలే ఉంటారు అని అవ్వకు వాడు తప్పుడు బోధలు చేసినాడు. నేడు కూడా సంఘ సిద్ధాంతములతో వాడు అనేకమైన దేవుని ప్రజలను వాడు మోసం చేస్తూ ఈ సంఘ శాఖలు నిజం అని బోధిస్తున్నాడు. అయితే దేవుడు మీరు నా వాక్యం వలన మీరు నిత్యము జీవిస్తారు. మత్తయి 4:4 దేవుని నోట నుండి వచ్చే ప్రతి మాట వలన మనం బ్రతకగలం అని దేవుడు తెలియజేసినాడు.

అపవాది తన యొక్క రాజ్యమును మతం అనే ముసుగులో నిర్మిస్తాడు. వాటి ద్వారా మృగం యొక్క ముద్ర వస్తుంది ప్రకటన గ్రంథం 18వ అధ్యాయంలో



దేవుడు తన ప్రజలపై దాడి చేయుటకు కమ్యూనిస్టులను అనుమతిస్తాడు. దానియేలు అంత్యకాల విషయాలను దానియేలు 12:4 దానియేలు నీవు ఈ మాటలను మరుగుచేసే అంత్యకాలము వరకు ఈ గ్రంథమును ముద్రించుము. చాలామంది నలుదిశల సంచరించినందున తెలివి అధికమగును అని నాతో మాటలాడు గాబ్రియేలను నతడు చెప్పెను. అలాగే ప్రకటనం గ్రంథం 1:19 వచనంలో మరియు ప్రకటన గ్రంథం 10:4 వచనంలో వీటిని అంత్యకాలం వరకు ముద్రించాలని తెలియజేసినాడు.

అపోస్తుడైయిన పౌలు ద్వారా దేవుడు సమాజం ఎలా ఉంటుంది మరియు అంత్యకాల సంఘం ఎలా ఉంటుందో పత్రికల ద్వారా తెలియజేసినాడు 2తిమోతికి 3:1-4. అంత్యదినములలో అపాయకరమైన కాలములు వచ్చునని తెలిసికొనుము ఏలయనగా మనుష్యులు స్వార్థప్రియులు ధనాపేక్షలు బింకములాడువారు అహంకారులు, దూషకులు, తల్లిదండ్రులకు అవిధేయులు కృతజ్ఞత లేనివారు అపవిత్రులు అనురాగరహితులు, అతిద్వేషకులు, అపవాదికులు, అబీతెండ్రీయులు క్రూరులు, సజ్జన ద్వేషులు, ద్రోహులు, మూర్ఖులు, గర్వాంధులు, దేవుని కంటే దేవుని కంటే సుఖానుభవమునే ఎక్కువగా ప్రేమించువారు, పైకి భక్తిగల వారివలె ఉండియు దాని శక్తిని ఆశ్రయించనివారునై యుందురు. ఇట్టి వారికి విముఖడవై యుండుము. ప్రపంచంలో ప్రజలను మోసం చేసే అనేకమైన దురాత్మలు లోకంలో ఉన్నాయి. కాని దేవుడు తన చివరి కాల ఏడవ దూత వర్తమానికుడు ప్రవక్త ద్వారా తన యొక్క వధువు పరిపూర్ణ వాక్య ప్రత్యక్షతను అనుగ్రహిస్తాడు. ప్రకటన 10:7, మలాకి 4:5.

బైబిల్ యొక్క మర్మములను అనేకమైనవి. అంత్యకాలం వరకు ముద్రించబడినవి. ఆదికాండం నుండి ప్రకటన గ్రంథం వరకు సమస్త మర్మములను తన యొక్క దూత ఈ కాలానికి ఇవ్వబడిన ప్రవక్త ద్వారా దేవుని దేవుని మర్మములు సమస్తం అయినవి. దేవుని యొక్క వర్తమానం ద్వారా

ఏడవదూత మలాకి 4:5 ప్రకటన 10:7 పిల్లలమైన మనం తండ్రులైన అపోస్తుల వైపు వారి వర్తమానం వైపు వారి పునాది వైపు తిరుగుతాము.

యోహాను దర్శనంలో దేవుడు తన పరిశుద్ధులను విమోచించుటకు బైబిలు మర్మములను తెలియజేయుటకు అంత్యకాలంలో ప్రవక్తను ఏర్పాటు చేసినాడు. ఆమోసు 3:7 తన సేవకులైన ప్రవక్తలకు తాను సంకల్పించిన దానిని బయలు పరచకుండా ప్రభువైన యెహోవా ఏమియు చేయడు. దేవుని వాక్యం ప్రవక్తల ద్వారా పలుకబడి అనేక హృదయములల్లో పునరుద్ధరించబడుతుంది. ఏడు ముద్రలను దేవుడు అమెరికాలోని జేఫిర్‌సన్‌విల్ ఇండియానలో మార్చి 17నుండి 24వరకు 1963లో బయలుపరచబడినవి. అవి ఇప్పుడు అనేకమైన భాషలల్లో అనువదించబడినవి.

యేసుక్రీస్తు శిష్యులతో ఇలా అన్నాడు. అపోస్తలుల కార్యములు 1:6-7 వచనంలో “కాబట్టి వారు కూడివచ్చినప్పుడు ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా? అని ఆయనను అడుగా ఆయన కాలములు సమయములను తండ్రీ తన స్వాధీనమందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పని కాదు” ఇశ్రాయేలును రక్షించుటకు అన్యవధువు సిద్ధపరుచుటకు తన సమయములను అన్ని కాలములను తనయొక్క స్వాధీనంలో ఉంచుకొనియున్నాడు. వర్తమానికుడు లేక ఏడవదూత ఆత్మద్వారా యోహాను పత్మాస ద్వీపంలో జరిగిన విషయాలను తెలుసుకొని విలియం బ్రెన్‌హాం గారు 1909 నుండి 1965) 1963లో ఆత్మద్వారా దేవుడు ఈ విషయములను తెలియజేసినాడు.

ఈ రోజుల్లో క్రైస్తవ బోధకులు దేవుని వాక్యాన్ని తమకు అనుకూలంగా బోధిస్తున్నారు. ప్రజలను తప్పుదోవ పాటిస్తున్నారు. యేసుక్రీస్తు పరిశుద్ధ బైబిల్ గ్రంథంలో గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి దారి చూపడు, ఇద్దరు వెళ్లి గుంటలో పడుతారు కదా ఇప్పుడు మత నాయకులు బోధకులు, ప్రజలకు తప్పుడు బోధన బోధిస్తూ



వారిని తప్పు త్రోవలల్లో నడిపిస్తున్నారు. కొలస్సీ 2:8 ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యచారమును అనగా ఈ లోకసంబంధమైన మూలా పాఠములను అనుసరించి మోసకరమైన నిరర్ధకతత్వం జ్ఞానం చేత మిమ్మును చెరపట్టుకొనిపోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి.

దేవుడు ఎల్లపుడు ఈ యొక్క మానవుని శరీరంలో నుండి ఆత్మద్వారా మాట్లాడుతాడు. ఆదికాండం 18వ అధ్యాయంలో అబ్రాహాం భార్య అయిన శారా హృదయాన్ని తెలుసుకొన్నాడు. హెబ్రీయులకు 4:12 వచన ప్రకారం వాక్యం సమస్త మూలుగులను ఎరుగుతుంది. అదే వాక్యం కన్యక గర్భంలో జన్మించింది యేసుగా ఇమ్మానుయేలుగా 2015 సం.ల క్రితం. ఇదే దేవుని అబ్రాహాం ఎలోహింగా ఆరాధించినాడు. ఇప్పుడు వధువు సంఘం కూడా అబ్రాహాం ఆరాధించిన దేవుని ఆరాధిస్తుంది. మొదటగా దేవుడు మోషేతో అగ్నిస్తంభంగా ఉన్నాడు వారిపై తరువాత యేసుగా శిష్యులతో ఉన్నాడు. ఇప్పుడు ఆత్మగా మనలో ఉన్నాడు. యేసుక్రీస్తు రక్షకునిగా మెస్సయ్యగా ఉన్నాడు (యోహాను 1:42, 45-50; 4:16-26, హెబ్రీయులకు 13:8 అవును ఆమేన్... హల్లేలూయా...

ఒక కాలం ముగించబడడానికి ముందు దేవుడు తనను తానుగా తన యొక్క స్వంత ప్రజలకు బయలుపరుచుకుంటాడు. ఇశ్రాయేలీయులకు యేసుగా సిలువవేయబడి, ఇప్పుడు వాక్య ప్రత్యక్షత ద్వారా తన వధువుకు తననుతానుగా బయలుపరుచుకున్నాడు. లోకం అంతానికి ముందు ఎందుకనగా లోకం సొదమ గొమొఱ్ఱగా మారిపోయింది. ఇది కాలిపోవడానికి ముందు దేవుడు ఇద్దరు దూతలను పంపినాడు. ఇప్పుడు ఇద్దరు దూతలు ఒకరు బేలీగ్రాహం గారు మరియు ఓరల్‌రాబర్ట్ గారు సువార్తను ప్రకటించారు. దూతలు సొదమను దర్శించిన తర్వాత అగ్నితో కాలినట్లుగా అన్యదేశీయులు అగ్నితో కాలిపోతాయి 3వ ప్రపంచ యుద్ధ సమయంలో ఆదికాండం 18:, లూకా 17:28-30.

దేవుడు తన దక్షవనంలో తన నిజమైన ప్రవక్తను బయలుపరిచినాడు. వాక్యం విస్తారంగా ప్రకటించబడుతుంది. అనేకమైన దేవుని పరిశుద్ధ గ్రంథ మర్మములు తెలియజేయబడుచున్నవి. ప్రవక్త విలియం బ్రెన్హాం గారి మేనేజర్ క్రొత్త ద్రాక్ష తోన అనే పుస్తకంలో వ్రాసినాడు. 1978 VO 10 No. 11 NG 4-7-22-24 ఇరీన్ బంక్టర్ తన పుస్తకంలో వ్రాసినాడు.

ఈ యొక్క సహోదరుడు ప్రవక్తను చాల దగ్గర నుండి పరీక్షించినాడు. కాని ప్రవక్త ఒక్క విషయంలో కూడా తప్పు చేయలేదు, తప్పుగా ప్రవర్తించలేదు. తన యొక్క క్రొత్త ద్రాక్ష తోట అనే పుస్తకంలో తెలియజేసినాడు. లోకసంబంధమగు విషయములను జ్ఞానపు మాటలను సిద్ధాంతాలను ప్రవక్త తన యొక్క వర్తమానంలో ఎక్కడా ప్రస్తావించలేదు. కేవలం ఆత్మ వలన మాత్రమే దేవుని వాక్యాన్ని బోధించి సర్వసత్యమును ఆత్మ ద్వారా అపోస్తలుల బోధను చివరికాల వధువుకు అందించినాడు. (మత్తయి 25:6 1తెస్సలోని4:16, ప్రకటన 14:9–11; 18:1–4)

దేవుని యొక్క శిష్యులు మరణించిన తరువాత సువార్త ఆగిన తరువాత రోమా దేశంలో నైసియా అనే ప్రదేశంలో క్రీ.శ. 325 సం.లో అపోస్తలుల కార్యములు 2:38 వచన ప్రకారం ఇవ్వవలసిన బాప్తీస్మంను మత్తయి 28:19 మార్చి, సూర్య దేవుని ఆరాధించే దినంగా అనేకమైన క్రైస్తవ ఆచారములు సిద్ధాంతములు ప్రవేశపెట్టియున్నారు. పౌలు, పేతురు బోధించి ఆజ్ఞాపించిన ప్రభువైన యేసుక్రీస్తు నామములో బాప్తీస్మమును ఆపివేసినారు. కాని ప్రవక్త విలియం బ్రెన్హాం గారి ద్వారా దేవుడు మళ్లీ అపోస్తలుల బోధను తిరిగి పునరుద్ధరించినాడు. ఏలయనగా తిరగి బలిపీఠమును కట్టినాడు. చివరికాల ప్రవక్త విల్లియం బ్రెన్హాం గారు (మత్తయి 11:25–27, ప్రకటన 22:6–9).

దేవుడు కొన్నిసార్లు ఒక మనిషిని ఉపయోగించుకుంటున్నాడంటే అది అనేకమైన ప్రజలను దేవుడు త్వరలో వాడుకుంటాడని సూచన. ఒక యోహాను దేవుడు వాడుకున్నాడంటే ప్రపంచంలో అనేకమైన వ్యక్తులను దేవుడు



వాడుకుంటాడు.

యోహాను దేవుని యొక్క చివరి కాల వాక్యం వధువుకు సాదృషంగా ఉన్నాడు. లవొదిక సంఘం నుండి దేవుడు వధువును బయటకు పిలుస్తున్నాడు. పేతురు ద్వారా దేవుడు నేటి తరానికి తన యొక్క వర్తమానం అందించినాడు. ప్రకటన గ్రంథం అధ్యాయం ద్వారా దేవుని ఆత్మ ద్వారా చివరికాల వధువు వాక్యప్రత్యక్షతను పొందుతుంది. ఏడవ దూత లేక వర్తమానికుని ద్వారా వధువు పరిపూర్ణమైన వాక్య ప్రత్యక్షతను పొందుతుంది. దేవుని మహాకృప ద్వారా అనేక వాక్య మర్మములను తెలుసుకొని సిద్ధపడి వధువు ఎత్తబడుతుంది. యేసు అన్నాడు నేను ఉండు స్థలంలో మీరు ఉండులాగున మరల వచ్చి నేను మిమ్ములను తీసుకొని వెళ్తాను. ఆమేన్.. హల్లెలూయా...

ప్రకటన 1:12–20లో ఉన్న విషయాలను వధువు తెలుసుకొని 2 కొరింథి 15:20–28 వాక్యం నెరవేర్పు కొరకు ఎదురు చూస్తుంటుంది. వధువు యేసుక్రీస్తు ఒక్కటిగా ఉంటుంది. ఆయన మనకు భర్తగా ఉంటాడు. నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తగా ఉన్నాడు. యేసుక్రీస్తు వాక్యమై ఉన్నాడు. ఆదియందు వాక్యం ఉండేను. వాక్యం దేవుని మీద ఉండేను. వాక్యమే దేవుడై ఉన్నాడు యోహాను 1:1. ఆదికాండంలో ఆదామును పిలిచిన స్వరం మోషే ద్వారా ఇశ్రాయేలీయులను పిలిచిన స్వరం నేడు నిన్ను పిలుస్తుంది.

ఏడవ సంఘ కాలమైన లవొదిక సంఘ కాలం పూర్తయిన వెంటనే దేవుడు మధ్యవర్తిగా తనయొక్క కార్యములను ముగించి దావీదు కుమారునిగా తీర్పు తీరుస్తాడు. న్యాయపీఠం ఎదుట ప్రతి దేశానికి ప్రతి మనిషికీ యోహాను 5:27. తండ్రిని ఘనపరుచునట్లుగా అందరును కుమారుని ఘనపరచవలెను. తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు. కుమారుని ఘనపరుచువాడు ఆయనను పిలిచిన తండ్రిని ఘనపరచాడు.

తీర్పు సమయములో గ్రంథములు విప్పబడిన తరువాత పాపులు బుద్ధిలేని ఐదుగురు కన్యలను మేకల నుండి గొఱ్ఱెలను వేరుపరచినట్లుగా పరిశుద్ధుల నుండి పాపులను దేవుడు వేరుపరుస్తాడు. ఆ వేరుపరిచే సమయంలో వారికీ తన యొక్క దైవజనుల ద్వారా తెలియజేసిన సత్యసువార్త వారికి సాక్ష్యార్థముగా వినిపిస్తాడు. ఎందుకనగా సువార్త సత్యం ద్వారా వారిని ముందుగా హెచ్చరించాడు. కాబట్టి అన్ని కాలములలో యుగములలో దేవుడు అలా హెచ్చరిక చేసినాడు కాబట్టి. యోహాను 17:20, దానియేలు 7:9-14.

మరచిపోకండి 7 సంఘ కాలములలో దేవుడు ఆల్ఫా ఒమేగా మొదటివానిగా, కడపటివానిగా ఉన్నాడు. ఆయన వాక్యంగా ఉన్నాడు. ఆదిమ అపోస్తలులను ఆయన వాక్యంతో నింపి నడిపించినాడు. విమోచించి బలపరచి వాడుకున్నాడు. తనయొక్క పరలోక రాజ్యవ్యాప్తి గురించి దేవుడు ఈ కాలంలో తనయొక్క చివరికాల వధువును వాక్యంతో అలంకరింపజేస్తాడు, పునరుద్ధరిస్తాడు.

ఏడవ దూత వర్తమానికుడు. దేవుని వాక్యమును పరిపూర్ణంగా వధువుకు అందిస్తాడు. చరిత్రలో ఏం జరుగుతుందో వధువుకు ఆత్మ ద్వారా దేవుడు మాట్లాడుతాడు. క్రీస్తు ఎవరు అంత్య క్రీస్తు ఎవరు. వాడు ఎలా వస్తాడు వధువుకు వాక్య ప్రత్యక్షి ద్వారా తెలుస్తుంది. వధువు బలమైన ఆత్మ వివేచన బలమైన ఆత్మ ప్రత్యక్షత కలిగి ఉంటుంది. వాక్యం వర్తమానంలో జీవించి ఎత్తబడుతుంది.

ప్రకటన 4:1 తరువాత ఏడు సంఘకాలములు ముగించబడుతాయి. దేవుని ఆత్మ యోహాను కొనిపోయిన తరువాత జరుగనైయున్న సంగతులు దేవుడు యోహానుకు తెలియజేసినాడు. అప్పుడు కృపా సింహాసనంపై ఉన్న దేవుడు న్యాయ సింహాసనంపై కూర్చుంటాడు. వధువు ఎత్తబడిన తరువాత కృపా తొలగించబడి యూదులకు కృప ఇవ్వబడుతుంది, అన్యులకు శ్రమల కాలం వస్తుంది.



ప్రకటన గ్రంథం 5 అధ్యాయంలో పెద్దలు యేసుక్రీస్తును రక్తసంబంధి యగు విమోచకున్నిగా పిలుస్తున్నారు. యోహాను బిగ్గరగా ఏడుస్తున్నాడు. గ్రంథమును విప్పుటకు ఎవడు యోగ్యుడో అని అప్పుడు పెద్దలలో ఒకడు ఏడ్వవద్దు. యూదా గోత్రపు సింహమైన దావీదు కుమారుడు జయించి ఉన్నాడు. గొఱ్ఱెపిల్లగా యేసుక్రీస్తు కార్చిన రక్తం ద్వారా చివరి కాల వధువు పూర్తిగా విమోచించినాడు. గొఱ్ఱెపిల్లగా దేవుడు లోకంలోని మరణాన్ని, సమాధిని జయించి ముద్రలను విప్పుటకు దేవుడు సర్వాధికారియైయున్నాడు. అది 1963 మేఘములలో తనను తాను వధువుకు వాక్యంగా బయలుపరుచుకున్నాడు.

యూదా గోత్రపు సింహమైన యేసుక్రీస్తు మరపు ముద్రను పగులగొట్టి ఆదాము నుండి ఇప్పటివరకు శాపిని, పాపిని తొలగించియున్నాడు. ఆయా రాజులకు రాజుగా ఉన్నాడు. ప్రకటన 5:7 ఎఫెసీ 4:30. దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి విమోచనదినము వరకు ఆయన యందు మీరు ముద్రింపబడి యున్నారు. దేవుడు తన వధువును వాక్యంతో ముద్రించి యున్నాడు. వారు విమోచించబడిన వారు పరిపూర్ణంగా 1 కొరింథి 13:10.

ప్రకటన గ్రంథం 10:1-6 వచనంలో బలిష్ఠుడైన వేరొక దూత పరలోకము నుండి దిగి వచ్చుట చూచితిని. ఆయన మేఘము ధరించుకొని యుండెను. ఆయన శిరస్సు మీద ఇంద్రధనస్సుండేను. ఆయన ముఖము సూర్యబింబము వలె ఆయన పాదములు అగ్ని స్తంభముల వలెను ఉండెను. ఆయన చేతిలో విప్పబడియున్న ఒక చిన్న పుస్తకముండెను. ఆయన తన కుడిపాదము సముద్రము మీదను, ఎడమపాదము భూమి మీద మోపి, సింహము గర్జించునట్లు గొప్ప శబ్ధముతో ఆర్భాటించేను. ఆయన ఆర్భాటించినప్పుడు ఏడు ఉరుములు వాటివాటి శబ్ధములు పలికెను. ఆ ఏడు ఉరుములు పలికినప్పుడు నేను వ్రాయబోవుచుండగా ఏడు ఉరుములు పలికిన సంగతులను ముద్రవేయుచు వాటిని వ్రాయవద్దని పరలోకము నుండి యొక స్వరము పలుకుట వింటిని

మరియు సముద్రము మీదను భూమి మీదను నిలిచియుండగా నేను చూచిన ఆ దూత తన కుడిచెయ్యి ఆకాశము తట్టు ఎత్తి ఇక్కడ దేవుడు దిగి వచ్చి ఒక నిబంధన చేస్తున్నాడు. దేవుడు రెండుమార్లు మేఘములలో వచ్చి ఏడుముద్రలను విప్పి తన యొక్క వధువుకు 1963లో అనుగ్రహించాడు. అది దేనికి సాదృషంగా జకర్య 14:3-4 గుర్తులుగా ఉన్నవి. రెండవ రాకడ అనగా ఆయన వాక్యాన్ని వాక్యం WORD తన ప్రవక్త ద్వారా వచ్చి మాట్లాడియున్నాడు.

బాప్తీస్మము ఇచ్చు యోహాను ప్రభువు రాకడకు మొదటగా వచ్చాడు. రెండవ రాకడకు, చివరికాల ప్రవక్తయైన సహోదరుడు విలియం మేరియన్ బ్రెన్హాంను పంపి వాక్య మర్మములను సమస్తం బయలుపరిచినాడు.

ప్రకటన గ్రంథం 5వ అధ్యాయంలో గ్రంథమును తీసుకొని ఏడు ముద్రలను విప్పినాడు మరియు ప్రకటన గ్రంథం 10వ అధ్యాయంలో దేవుడు తన ప్రవక్తకు బయలుపరచి దేవుని మర్మములను బయలుపరిచి ముగించాడు. మర్మమైయున్న క్రీస్తు బయలుపరచబడుట రెండవ రాకడ ప్రవక్త నోటి ద్వారా ఆమేన్... తన ప్రవక్త అయిన విలియం బ్రెన్హాం గారి ద్వారా దేవుడు సర్వ పరిపూర్ణమైన వాక్యాన్ని బయలుపరిచియున్నాడు. మనము దేవుని స్వరమును వినాలి. ఆయనే మొదటివానిగా, కడపటివానిగా ఉన్నాడు, ఆదియు, అంతముయు అయి వున్నాడు.

మళ్లీ భూలోకమైన దూతలు లేక వర్తమానికులు లేరు ఇక రారు. పరలోకం నుండి దేవదూత దిగి వచ్చి ఏడుముద్రలు ప్రవక్త ద్వారా వధువుకు ఇవ్వబడినవి. ఏడవదూత చివరివానిగా ఉన్నాడు. దేవుడు మనకు గొప్ప ప్రత్యక్షతను అనుగ్రహించాడు. పరలోక పెండ్లికుమారుడు భూలోక పెండ్లికుమార్తె ప్రభువుతో యుగయుగములు ఉండుట ఎంత గొప్ప ప్రేమ మాధుర్యం. ఈ వర్తమానమును మనం ఇంకా అనేకులకు తెలియపరచాలి. అనేక ప్రజలకు దేశాలకు ఆయా భాషలు మాట్లాడేవారికి మరియు రాజులకు.



ప్రకటన 22:10-21 దూత ఏడవ దూత సంఘకాలంలో వధువు బోధిస్తుంది. ఇందులో ఉన్న విషయములను ముద్రించుకోండి. సమయం ముగియబడింది. వధువు వాక్యంతో పునరుద్ధరించబడుతుంది.

దేవుడు వాగ్దానం చేసినాడు. మీయొక్క విశ్వాసమును తిరిగి పునరుద్ధరిస్తానని. వాక్యం ఎప్పుడు కేవలం ప్రవక్తల యొద్దకు మాత్రమే వస్తుంది. నీ మీదకు వచ్చింది. స్వీకరించు, సిద్ధపడు ఎత్తబడు ఆమేన్...

దేవుడు వాగ్దానం చేసాడు. మీ విశ్వాసాన్ని నేను తిరిగి పునరుద్ధరిస్తాను. నా వాక్యముతో మిమ్మల్మి బలపరచి విశ్వాసములో పరిశుద్ధతలో మిమ్మల్ని సర్వ పరిపూర్ణులుగా మార్చి నేనుండు స్థలములో మీరు ఉండులాగున నేను మరలా వచ్చి నేను మిమ్ములను నేనుండు స్థలములోనికి తీసుకొని పోవుదునని యేసుక్రీస్తుల వారు తన యొక్క పరిశుద్ధ గ్రంథములో మనకు తెలియజేసినాడు. నీకు పునరుత్థానము రావాలంటే వాక్యము నీయొద్దకు రావాలి. వాక్యము నీయొద్దకు రావాలంటే నీవు ప్రవక్త దగ్గరకు వెళ్లాలి. దేవుడు ఎల్లప్పుడు ప్రవక్త ద్వారానే మాట్లాడుతాడు. తనయొక్క ప్రవచనాలను తనయొక్క దర్శనాలను తనయొక్క ఆలోచనలను తనయొక్క మార్గాలను దేవుడు ముందుగా ప్రవక్తకు తెలియజేస్తాడు. ప్రవక్త దేవునియొద్ద నుంచి అన్ని విషయాలను తెలుసుకొని ప్రజలయొద్దకు వచ్చి దేవుని దగ్గర నుంచి పొందుకున్న అనేక దైవికమైనటువంటి దేవుని మర్మములను ప్రత్యక్షతలను ప్రవచనములను దర్శనములను ప్రజలకు తెలియజేస్తాడు. ఆమోసు గ్రంథం 3:7వ వచనం ప్రకారం ప్రవక్తకు తెలియజేయకుండా ప్రజలకు ఏ విషయాలు తెలియజేయడు. అందుకని ప్రతీ కాలానికి దేవుడు ఒక వర్తమానాన్ని ఒక వర్తమానికున్ని దేవుడు ఆయా కాలములలో దేవుడు అనుగ్రహించాడు. నోవహు కాలంలో ప్రవక్త నోవహు వర్తమానికుడు వర్తమానము ఓడలోనికి ప్రవేశించడం. మోషే కాలంలో ప్రవక్త మోషే. కాలానికి ఇవ్వబడిన వర్తమానకు ఐగుప్తును వదిలిపెట్టి పాలు తేనెలు ప్రవహించు కానాను దేశంలో ప్రవేశించడం.

ఇలా అనేక ప్రవక్తలను అనేక కాలములలో వర్తమానాలు ఇస్తూ, వర్తమానికులైన ప్రవక్తలను పంపిస్తూ ఆయా కాలములలో తనయొక్క ప్రజల యొక్క విశ్వాసాన్ని బలపరుస్తూ దీవిస్తున్నాడు.

ఈ అంత్యకాలంలో మనం లవొదికయ అను సంఘకాలంలో జీవిస్తున్నాము. ఈ కాలంలో ప్రజలు దేవున్ని పూర్తిగా మరిచిపోయి దేవునికి వ్యతిరేకమైన జీవన విధానాన్ని జీవిస్తున్నారు. అయితే దేవుడు లవొదికయ సంఘ కాలంలో అంటున్నాడు ఇదిగో నేను తలుపు తట్టుచున్నాను, ఎవడైనను నా స్వరం విని తలుపు తీసిన యెడల నాతో కూడా అతడును, అతడుతో కూడా నేనును కలిసి భోజనము చేయుదును అని దేవుడు అంటున్నాడు. ఈ చివరి సంఘ కాలమైన లవొదికయకు ఒక ప్రవక్తను దేవుడు పంపినాడు. ఆయన పేరు విలియం మేరియన్ బ్రెన్‌హాం. ఏడవ వర్తమానికుని ద్వారా లోకమును సంఘ సిద్ధాంతాలను వదిలి వాక్యములోనికి రండి అని నినాదించినాడు. తిరిగి వాక్యములోనికి వచ్చుట, వాక్యములో సమకూర్చబడుట, వాక్యమును గ్రహించుట. అపోస్తుల కాలం నాటి కోల్పోయినటువంటి విశ్వాసాన్ని తిరిగి దేవుడు ఏడవ దూత అయిన ప్రవక్త ద్వారా మనకు అందిస్తున్నాడు. ప్రవక్తను నమ్మండి, వర్తమానాన్ని చేర్చుకొనండి. ప్రవక్తను నమ్మినవారు ప్రవక్త యొక్క ఫలము పొందును.

దేవుడు మిమ్ములను దీవించును గాక! మీ ప్రశస్తమైన సమయానికి వందనములు. ఈ సుదీర్ఘమైనటువంటి దేవుని యొక్క వర్తమానులు అయి వుంటున్నవి. కానీ మీకు తొందరగా అర్థం కావటానికి ఈ చిన్నవిషయాలను మీముందు ఉంచుతున్నాము. ఇది చాలా లోతైన దేవుని యొక్క ఉపదేశములు. దేవుడు ఏర్పాటు చేసుకుంటేనే తప్ప ఇట్టి ప్రత్యక్షతలను అర్థం చేసుకోలేరు. మేము నమ్ముతూ విశ్వసించుతూ మీ గురించి ప్రార్థిస్తున్నాము. దేవుడు మిమ్ములు ఎన్నుకున్నాడని. లోకమును వదలండి, సంఘ సిద్దాంతాలను వదలండి వాక్యమైన



దేవున్ని ఆరాధించండి. వాక్యపు వధువుగా మార్చబడండి, దేవుడి రాకడలో ఎత్తబడండి.

ప్రకటన గ్రంథం 19:7 సర్వాధికారియు మన ప్రభువును మన దేవుడు ఏలుచున్నాడు. ఆయనను స్తుతించుడి. గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చి యున్నది. ఆయన భార్య తనను తాను సిద్ధపరుచుకొని యున్నది. గనుక మనము సంతోషపడి ఉత్సహించి, ఆయనను మహిమపరచెదమని చెప్పగా వింటిని. మరియు ఆమె ధరించుకొనుటకు ప్రకాశములను నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకివ్వబడును. అవి పరిశుద్ధుల నీతిక్రియలు మరియు అతడు నాతో ఈలాగు చెప్పెను. గొఱ్ఱెపిల్ల పెండ్లి విందుకు పిలువబడినవారు ధన్యులు అని వ్రాయుము మరియు ఈ మాటలు దేవుని యదార్థమైన మాటలు అని నాతో చెప్పెను.

ప్రకటన గ్రంథం 21:1-2 అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచెదను. మొదటి ఆకాశము, మొదటి భూమి గతించిపోయెను. సముద్రము ఇకనూ లేదు. మరియు నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధ పట్టణము తన భర్త కొరకు అలంకరించబడిన పెండ్లికుమార్తె వలె సిద్ధపడి పరలోకమందున్న దేవుని యొద్ద నుండి దిగి వచ్చుట చూచితిని.

ఇప్పుడు మనము దేవుని వాక్య వధువుగా ఉంటున్నాము. ఆయన వాక్య వధువు గురించి రెండవసారి ఆయన వధువను తీసుకొని వెళ్లనీకి వస్తున్నాడు. వాక్యమును, వర్తమానమును నమ్మి దేవుని రెండవ రాకడలో వధువుగా ఎత్తబడండి. దేవుడు మిమ్ములను దీవించును గాక!

*****

# ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It is higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane and so far as Dr. McDonald can determine, there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him, for he would like some more clues about the cloud 26 miles up - no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M. W.N.W. OF WINSLOW



కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# The Seventh Angel and the Mystery of God



# దేవుని మర్మము మరియు ఏడవ దూత






ప్రవక్త : విలియం మేరియన్ బ్రెన్‌హాం గారు